# విజయవాడ నార్త్‌జోన్ ఏసిపి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.30-01-2018.**

విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన పసలపూడి శ్రవంతి (25) ఈమె గవర్నర్ పేటలో ఒక షాపులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తుండగా రామవరప్పాడుకు చెందిన కప్పారెడ్డి ప్రవీణ్ కుమార్ (29) అను అతను ఆమె వెంటపడి అమెను వేదించి తనను పెళ్ళి చేసుకుంటానని అమె ఫోన్ నెంబర్ తీసుకుని అమెతో పరిచయం ఏర్పాటు చేసుకుని అమెతో ప్రతిరోజు ఫోన్‌లో మాట్లాడుతుండేవాడు ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్ తనను పెళ్ళి చేసుకుంటానని అనగా శ్రవంతి తన తండ్రిగారిని అడగమని చెప్పగా తన తండ్రిగారు అయిన పసలపూడి నాగేశ్వరరావును ప్రవీణ్ కలసి తనకు వ్యాపారాలు ఉన్నాయని నాకు ఇంకా వివాహం కాలేదు అని నమ్మబలికి తన తండ్రిని ఒప్పించినాడు. కొంత కాలానికి శ్రవంతి తండ్రి గారు చనిపోగా తన తండ్రిగారికి వచ్చిన ఫియఫ్ రూ.3 లక్షలు నగదు మరియు అమె సంపాదించిన రూ. 1 లక్ష మొత్తం కలిపి రూ.4 లక్షలను ప్రవీణ్ కుమార్ తన బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేసుకుని నీకు అవసరమైనప్పుడు ఇస్తానన్నాడు. ప్రవీణ్ కుమార్, శ్రవంతి ఇంటికి వచ్చినప్పుడు ఇద్దరు పిల్లలను వెంట తీసుకుని వచ్చేవాడు ఎవరు పిల్లలు అని శ్రవంతి అడుగగా తన అక్క పిల్లలు అని చెప్పేవాడు. అంతట శ్రవంతి విచారించగా ప్రవీణ్ కుమార్‌కు గతంలోనే వివాహం అయినట్లు ఆ ఇద్దరు పిల్లలు తన పిల్లలని తెలవడంతో ప్రవీణ్‌ను నిలదీయగా తనకు గతంలో వివాహం అయినట్లు ఒప్పుకున్నాడు. అంతట శ్రవంతి నన్ను పెళ్ళి కాలేదు అని నమ్మించి నా నగదు నా తండ్రిగారి పియఫ్ నగదును తీసుకుని మోసంచేశావు అని బాదపడింది.

ఈ క్రమంలో శ్రవంతి నాజోలుకు రావద్దు నా తండ్రిగారు చనిపోయినారు నాతల్లి మరియు మామయ్యలు నాకు వేరే సంబందం చూస్తాను అని ప్రవీణ్‌కు చెప్పగా అంతటి ప్రవీణ్ కుమార్ నువ్వు నన్ను పెళ్ళి చేసుకోవలసినదే అంటు తనవెంట పడుతూ తన ఇంటికి వెళ్ళి వేదించి అమె పట్ల అసభ్యకరంగా మాట్లాడి తనను పెళ్ళి చేసుకోపోతే తనను మరియు తన తల్లి, మామయ్యలను చంపుతానని బెదిరించినాడు.

అంతట శ్రవంతి తనను పెళ్ళి అయినా పెళ్ళి కాలేదని మరియు తన నగదున తీసుకుని మోసం చేసి తనను అన్నిరకాలుగా నాశనం చేసి రెండవ పెళ్ళి చేసుకోమని దారుణంగా వేదిస్తున్న ప్రవీణ్ కుమార్ తన వెంట పడవద్దని చెప్పినా కూడా తన వెంట పడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ది.26.10.2017న ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

ఈ క్రమంలో శ్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్ సింగ్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ది.03.11.2017వ తేదిన ప్రవీణ్ కుమార్ కోర్టులో సరెండర్ అవగా కోర్టు అతనికి బెయిలు మంజూరు చేసినది. అంతట ప్రవీణ్ కుమార్ దానిని మనసులో పెట్టుకుని ఆమెను ఆమె కుటుంబాన్ని వేదించాలని కోర్టు నుండి తన మామయ్య చంద్రశాకర్‌కు ప్రవీణ్ కుమార్ మరియు అతని స్నేహితుడు నందమూరి ప్రసాద్ దగ్గర నుండి రూ.7 లక్షల తీసుకున్నట్లుగా కోర్టునుండి తప్పుడు నోటీసులు పంపించి తన మామయ్యను వేదించి మరియు శ్రవంతితో ప్రవీణ్ కుమార్‌కు పెళ్ళి కాకపోయినా పెళ్ళి అయినట్లు తను కాపురానికి రావటంలేదు అని తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టునుండి నోటీసులు పంపించి తనను మరియు తన కుటుంభ సభ్యులను వేదించాడు. శ్రవంతి తన అక్కగారి ఇంటికి వెళ్ళుతున్న సమయంలో ప్రవీణ్ కుమార్ బైకుపై వచ్చి శ్రంతిని ఆపి తను అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పెట్టిన కేసు వెనక్కు తీసుకొమని లేకపోతే చంపుతానని బెదిరించాడు, మరలా ది.11.01.2018వ తేదిన ప్రవీణ్ కుమార్ మీద ఫిర్యాదు ఇవ్వడానికి అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా ప్రవీణ్ కుమార్ మరియు తన స్నేహితులు నందమూరి ప్రసాద్‌లు కారులో వచ్చి శ్రవంతిని ఆపి ఎక్కడికి వెళ్ళుచున్నావు అని అడగగా ఆమె మీపైన ఫిర్యాదు చేయుటకు వెళ్ళుతున్నారు అని చెప్పగా నీవు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తే నీకు సంబందించిన ఫోటోలు నాదగ్గర ఉన్నాయి వాటిని నెట్టలో పెడతాను అని ఆమెను నోటికి వచ్చినట్లు తిట్టి ఆమెను బెదిరించి వెళ్ళిపోయినాడు. అంతట ఆమె బయపడి ఇంటికి వెళ్ళి ఆ మరుసటి రోజు అనగా ది.12.01.2018వ తేదిన తన తల్లి రమాదేవితో అజిత్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా అదేరోజు అజిత్‌సింగ్ పోలీసు వారు కేసు నమోదు చయడమైనది. కేసును దర్యాప్తు చేసి అతనిని అరెస్టు చేయడానికి అజితసింగ్ పోలీసు వారు ప్రవీణ్‌కుమార్ ఇంటికి వెళ్ళగా తన లాయర్ అయిన కిరణ్ కుమార్ సహాయంతో దొరకకుండా తప్పించుకుని తిరుగుతూ ది.29.01.2018వ తేదిన కోర్టులో సరెండర్ అవగా కోర్టు వారు అతనికి బెయిలు ఇచ్చినది.

పై రెండు కేసులలో నిందితుడు అయిన ప్రవీణ్ కుమార్ తరుపు లాయిర్ అయిన కిరణ్ కుమార్ అసత్య ఆరోపణలతో కోర్టు నోటీసులు పంపుతూ ఫిర్యాది అయిన శ్రవంతిని వేదిస్తున్నాడని శ్రవంతి పేర్కొంది.

(మిగతాది రెండవ పేజీలో...)

ప్రవీణ్ కుమార్ తరుపు లాయిర్ అయిన కిరణ్ కుమార్ పైన నున్న పోలీసు స్టేషన్‌లో 2015 సంవత్సరంతో కేసు నమోదు అయినది. ఆ కేసులో ప్రదమ ముద్దాయి అయిన ఓర్సు సుమ ప్రియ మరి కొందరితో కలసి జె.ఎన్.ఎన్.యు.ఆర్.యమ్ స్కీమ్ క్రింద ప్రభుత్వం వారు పేద ప్రజలకు ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చే ఇళ్ళను ఇప్పిస్తామని కొంత మంది భాదితుల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి కోట్ల రూపాయిలు మోసం చేసినది. ఆ కేసు నమోదు అయిన పిమ్మట ఓర్సు సుమ ప్రియ మరియు తన భర్త తన బందువులతో కలసి కేసు విషయమై ఈ లాయిర్ కిరణ్ కుమార్‌ను సంప్రదించి తాము తప్పు చేసినట్లు ఒప్పుకుని తమ వద్ద మోసం చేసిన సొత్తు ఉన్నట్లు తెలిపి సదరు కేసులో లాయిర్‌గా ఉండమని కోరగా అతను బాద్యత గల అడ్వకేట్ వృత్తిలో ఉండి నిరుపేదలు మోసపోయిన కేసులో బాద్యతగా వ్యవహరించి కోర్టువారికి గాని పోలీసువారికి గాని విషయాన్ని తెలపకుండా మోసం చేసిన వ్యక్తులకు సహకరిస్తూ, దొరికితే దొంగ దొరకక పోతే దొరలే కాబట్టి వారివద్ద మోసం చేసిన సోత్తు ఉంటే వారికి ఇబ్బంది అని తాను లాయర్ కాబట్టి తనను ఎవరూ ఏమీ చేయలేరు అని ఆ మోసం చేసిన సొత్తు తనవద్ద ఉంటే మంచిది అని వారికి చెప్పి వారివద్ద ఉన్న మోసం ద్వారా సంపాదించిన సొత్తులొ రూ.17 లక్షలు మరియు బంగారం వారు దాచి ఉంచిన ప్రదేశం వద్దకు వారితో తానుకూడా వెళ్ళి అతను ఆసొత్తును తీసుకుని కొద్దికాలం ముద్దాయిలను దాచి ఉంచి నేరానికి సహకరించిన విషయం ముద్దాయిలు దొరికిన తరువాత పోలీసు విచారణలో ఈ విషయాలు వెలుగులోనికి రాగా లాయర్ కిరణ్ కుమార్ కోసం పోలీసు వారు వెదుకుచుండగా పోలీసు వారి నుండి తప్పించుకుని కోర్టు వారి ద్వారా ముందస్తు బైయిలును పొందినారు. ముద్దాయి తరుపు న్యాయవాది తన తరుపు క్లైంట్‌కు అనుకూలంగా కోర్టులో వాదించడం అది వారి విధి కాని ఈ విధంగా తన న్యాయవాద వృత్తిని అడ్డుపెట్టుకుని తప్పు చేసిన వ్యక్తులతో చేతులు కలిపి తానుకూడా నేరం చేయడం అనేది పవిత్రమైన న్యాయవాద వృత్తికే కళంకము.

పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాదితులకు, బలహీనులకు మరియు నిస్సహాయులకు న్యాయం అందించేందుకు పోలీసు శాఖ ఎప్పుడూ కృషి చేస్తుంది.

ఈ కేసులోని బాధితురాలు, లాయిర్ తనమీదు తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెడుతున్నాడు అని ఆరోపించారు.

**నార్త్ జోన్ ఏసిపి,**
**విజయవాడ నగరం**

-- xx --